# TELUGU (CODE 007)
# CLASS – X (2021 – 22)
# Term-II
# Marking Scheme

**Time :- 2Hrs** **Total :- 40 Marks**

---

**మూల్యాంకన సూచనలు**

1. 8 అక్షరదోషాలకు 1 మార్కు వంతున తగ్గించాలి.

2. చక్కటి వాక్యనిర్మాణంతో అర్థవంతంగా, దోషరహితంగా వ్రాసిన జవాబులకు పూర్తి మార్కులు ఇవ్వ వచ్చు.

**భాగము - ఎ**

1 . . ఎ . క్రింది గద్యాంశమును చదివి అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును వ్రాయుము . ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు నిర్ణయించటం జరిగింది . సరైన జవాబులకు పూర్తి మార్కులు 5 × 2 = 10

**<u>జవాబులు</u>**

i ) ప్రకృతి మనిషికి పరస్పర సంబంధం ఉంది. ఈ అను బంధాన్ని విస్మరిస్తే మనిషి మనుగడ కే ప్రమాదం.

ii ) శాకుంతలం' ద్వారా పాలించేవారు కేవలం ప్రజలహితాన్నే గాక ప్రకృతి హితాన్ని సైతం దృష్టి లో ఉంచుకోవాలి అనే సందేశం ఉంది.

iii ) ప్రతి ఇంటా మొక్కలు చెట్లు పెంచాలని, అది గృహస్థ ధర్మమని, పూలమొక్కలు చెట్లు ఉన్న చోట దేవతలు కొలువుంటారని మహాభారతం చెప్పింది.

iv) నేలపచ్చదనంలో నది చల్ల దనంలో సూర్యతేజంలో భగవానుని కరుణను దర్శించ గలిగిన ఉదాత్త సంస్కృతి మనది.

v ) నేల, నీరు, తేజస్సు , ఈ సమస్త ప్రకృతిని దేవతా స్వరూపంగా భావించి వాటిని కలుషితం కాకుంగా కాపాడు కుంటే కరువు కాటకాలను నివారించు వచ్చు.

## భాగము - బి

2 . ఇచ్చిన విషయాన్ని గూర్చి లేఖ వ్రాయండి 1 × 4 = 4

స్థలం , తేదీ 1/2 . సంబోధన 1/2 , చిరునామా 1/2 . సంతకం 1/2 2 marks

విషయాను గుణంగా రాస్తే 2 marks

వాక్యనిర్మాణం , అక్షరదోషాలు లేకుండా వ్రాసిన సరైన జవాబుకు పూర్తి మార్కులు ( 4 )

## భాగము - సి

3 ) ఈ క్రింది పద్యపాదానికి గణ విభజన చేసి గురు లఘువులను గుర్తించి ఏ పద్యపాదమో తెలిపి యతి స్థానాన్ని. తెలుపుట. 1×2= 2

మార్కుల విభజన :- గణవిభజన 1/2 Mark

గురు లఘువులు గుర్తించుట 1/2 Mark

పద్యపాదం తెలిపినందుకు 1/2 Mark

యతి స్థానం తెలిపినందుకు 1/2 Mark

<u>**జవాబు**</u>

I I U U I I U I U I I I U U U I U U I U

" విపరీ త ప్రతి భాష లే మిటికి నుర్వీనా థ! యీ పు త్ర గా "

స. భ. ర. న. మ. య. వ

పద్యపాదం :- మత్తేభం

యతి 14 వ అక్షరం. వి - వీ

అడిగిన అన్ని విషయాలకు సరైన జవాబులు తెలిపినచో పూర్తి మార్కులు .

4. ) ఈ క్రింది పదాలలో ఒక దానిని విడదీసి సంధి పేరు సూత్రం రాయండి. 1×2=2

i ) నెత్తురుటేరులు. ii ) కట్టనుగు

జవాబులు

పదం విడదీసినచో. 1/2 Mark

సంధి పేరు వ్రాసినచో 1/2 Mark

సూత్రం వ్రాసిన 1 Mark

i ) నెత్తురు + ఏరులు = నెత్తురేరులు , నెత్తురుటేరులు ( టుగాగమ సంధి )

సూత్రం:- కర్మధారయమున పేర్వాది శబ్దంబుల ఉత్తునకు అచ్చు పరంబగునపుడు టు గాగమం విభాషణగానగు

ii ) కడు + అనుగు = కట్టనుగు ( ద్విరుక్తటకార సంధి )

సూత్రం :- కుఱు , చిఱు , కడు , నడు, నిడు శబ్దంబుల ' ఱ , డ ' లకు అచ్చు పరంబగునపుడు ద్విరుక్త టకారంబగు'

5 ) ఈ క్రింది సమాసములకు చెందిన పదాలలో ఒకదానికి విగ్రహవాక్యం రాసి, సమాసం పేరు లక్షణం రాయండి.

1×2 = 2

i ) మోక్షలక్ష్మి. ii ) కమలానన

విగ్రహవాక్యం వ్రాసినచో :- 1/2 Mark

సమాసం పేరు :- 1/2 Mark

లక్షణం:- 1 Mark

జవాబులు

i ) విగ్రహవాక్యం :- మోక్షమనెడి లక్ష్మీ .

సమాసం పేరు :- రూపకసమాసం

లక్షణం:- ఉపమనోపమేయములకు అభేదం చెప్పుట లేదా ఉపమానము యొక్క ధర్మం ఉపమేయము నందు ఆరోపించుట

ii ) విగ్రహవాక్యం :- కమలమువంటి ఆననము కలది.

సమాసం:- బహువ్రిహి

లక్షణం :- అన్యపదార్థ ప్రధానం బహువ్రిహి

6. ) ఈ క్రింది వానిలో ఒక దానిని గూర్చి అడిగిన విధంగా రాయండి. 1×2= 2

i ) " సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతులు " ఈ వాక్యము ఏ అలంకారమునకు చెందినదో తెలిపి లక్షణం రాయండి.

ii ) అర్థాంతరన్యాసాలంకార లక్ష్య , లక్షణము వ్రాయండి.

i ) అలంకారము తెలిపినందుకు 1 మార్కు

ii ) లక్షణము వ్రాసినందుకు 1 మార్క్

i ) జవాబులు

" సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతులు " --- ఈ వాక్యం ' క్రమాలంకారం ' ( యథాసంఖ్యాలంకారం )

లక్షణం :- ' క్రమాసంఖ్యాకములగు వాని సమన్వయం క్రమాలంకారం ' అనగా ఒక క్రమంగా ఉన్న పదాలకు అదే క్రమంలో అన్వయం కలిగించడాన్ని క్రమాలంకారం అంటారు.

ii ) అర్థాంతరన్యాసాలంకార ఉదాహరణ తెలిపినందుకు 1 మార్కు

లక్షణం వ్రాసినచో 1 మార్కు మొత్తం 2 మార్కులు సరైన జావాబుకు పూర్తి మార్కులు.

జవాబు

" శివాజీ కళ్యాణి దుర్గాన్ని జయించాడు

వీరులకు సాధ్యముకానిది లేదు కదా!

లక్షణము :- విశేష విషయాన్ని సామాన్య విషయం చేతగానీ సామాన్య విషయాన్ని విశేష విషయంతోగానీ సమర్థించుట

**భాగము - డి**

7. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయుము. 1×3=3

i ) మహోన్నతులైన స్త్రీల విశేషాలు సేకరిస్తున్న సందర్భంలో సంపాదకులు పొందిన అనుభూతులేమిటి ?

ఇచ్చిన ప్రశ్నకు అక్షర దోషాలు లేకుండా పూర్తి జవాబు వ్రాసినచో మొత్తం మార్కులు ఇవ్వవచ్చు.

జవాబులు

i ) అనేక రంగాల్లో పనిచేసిన కొన్ని వందలమంది స్త్రీలను చూసినపుడు, వారితో ఇంటర్వ్యూలు చేస్తూ, వారి జివిత విశేషాలు, వారు నిర్వహించిన ఉద్యమాలు వాళ్ళు సాధించిన విజయాలు చెబుతుంటే రచయితలు ఎంతో అనుభూతిని పొందారు. స్త్రీల చైతన్యం, వారి వేగం, వారి జీవనవిధానం, సామాజికంగా వారిలో వచ్చిన మార్పులు చూసి, చెపుతుంటే విని సంపాదకులు ఎన్నో మధురానుభూతులు పొందారు.

ii ) " బాబూ! ఈ వయస్సులో చదువుకుంటే , ఆ వయస్సులో సంపాదించుకోవచ్చు " ఈ వాక్యం గురించి మీ అభిప్రాయాన్ని రాయండి.

ఇచ్చిన ప్రశ్నకు అక్షర దోషాలు లేకుండా పూర్తి జవాబు వ్రాసినచో మొత్తం మార్కులు ఇవ్వవచ్చు.

జవాబు :- బాబూ! ఈ వయస్సులో చదువుకొంటే ఆ వయస్సులో సంపాదించుకోవచ్చు' అని ఈ పాఠంలో వృద్ధుడు ఒక బాలునితో అన్నాడు. అది నిజమే. బాల్యదశలో ఉన్నప్పుడు చక్కగా చదువుకోవాలి. బాగా చదువుకున్న వానికి చదువుకి తగ్గ ఉద్యోగం వస్తుంది. ఉద్యోగానికి తగ్గ జీతం వస్తుంది. అదే చిన్నతనంలో సంపాదనకు అలవాటు పడితే చదువు మీద శ్రద్ధ ఉండదు. ప్రయోజకుడు కాలేడు. సంపాదన కూడా అంతంత మాత్రంగా ఉంటుంది. కాబట్టి చిన్న వయస్సులో చదువుకుంటే పెద్దయ్యాక సంపాదించుకోవచ్చు.

8. ఈ క్రింది వానిలో ఒక దానికి సందర్భవ్యాఖ్య రాయండి. 1×2=2

i ) " దాని దుంపదెగ! - ఆ అభిమానం మరీ ఎక్కువైపోతుంది "

ii ) " సంప్రదాయ చరిత్రకారులు స్త్రీలను చరిత్రలో అక్కడక్కడా పొడరు అద్దినట్లు అద్దుతుంటారు "

కవి పరిచయం 1/2 Mark

సందర్భం:- 1/2 Mark

భావం:- 1. Mark

అక్షర దోషాలు లేకుండా వ్రాసిన సరైన జావాబుకు పూర్తి మార్కులు ఇవ్వవలెను.

జవాబులు

i ) ఈ వాక్యం పులికంటి కృష్ణారెడ్డి గారు రచించిన కథావాహిని నుండి గ్రహింపబడిన ' గోరంతదీపాలు ' అను పాఠ్యభాగం నుండి గ్రహింపబడినది.

సందర్భం:- తెలుగు భాష పట్ల తెలుగు వారికి బోలెడంత అభిమానం ఉంటుందని వృద్ధుడు యువకుడు చర్చించుకుంటున్న సందర్భంలో వృద్ధుడు పలికిన మాటలివి.

భావం:- తెలుగుభాష పట్ల అభిమానం ఉన్నవాడు తన పక్కవాడి చేతులో తెలుగు పుస్తకం కానీ లేదా వార్తాపత్రిక కానీ కనబడితే ఆ అభిమానం మరింత ఎక్కువవుతుంది పై వాక్య భావం.

ii ) - పరిచయం : ఈ వాక్యం ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్ సంపాదకత్వంలో వెలువడిన 'మహిళావరణం' అనే గ్రంథం నుండి గ్రహింపబడిన 'మా ప్రయత్నం' అనే పాఠములోనిది.

సందర్భం : సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. అయితే ప్రస్తుత గ్రంథ సంపాదకులు అనేక రంగాలలో రాణించిన మహిళలతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో స్త్రీలు చరిత్ర నిర్మాతలుగా ప్రధాన పాత్రను పోషిస్తున్నారనే విషయం అర్థమైందని వివరించిన సందర్భములోనిది.

భావం : కొంతమంది సంప్రదాయ చరిత్రకారులు మాత్రం స్త్రీలను చరిత్రలో చిన్నచూపు చూస్తున్నారని పై వాక్యానికి భావము.

9. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థము వ్రాయుము 1×4=4

పద విభజన 1/2 Mark

అన్వయక్రమము 1 Mark

ప్రతిపదార్థము 2 1/2 Marks

అక్షరదోషములు లేని అర్థవంతమైన జవాబునకు పూర్తి మార్కులు ఇవ్వవలెను.

జవాబు

i ) అనవుడున్ = అనిన పిమ్మట (ఇట్లు వేదవ్యాసుడు పలికిన తరువాత)

కమల +ఆనన = పద్మము వంటి ముఖము కలదైన ఆ ముత్తైదువ (పద్మముఖియైన ఆ ముత్తైదువ)

అల్ల= కొంచెము

నవ్వి = నవ్వి

ఇట్లు = ఈ విధముగా

అనున్ = పలికినది

ఓ మునివర = ఓ ముని శ్రేష్ఠుడా! (ఓ వేదవ్యాసుడా!)

లెస్స+కాక = మంచి జరుగునుగాక!

నీవు = నీవు

శిష్య = ఛాత్రుల యొక్క

గణమున్ = సమూహమును

కొని = తీసికొని

చయ్యనన్ = వెంటనే

రమ్ము = రావలయును

విశ్వనాథుని = విశ్వేశ్వరుని యొక్క

కృప పేర్మిన్ = కరుణాతిశయము (వలన)చేత

ఎంత+వారు = ఎంత మంది (ఎందఱు)

అతిథుల్ = ఆగంతుకులు

చను+తెంచినన్ = వచ్చినను, వచ్చినప్పటికిని

కామధేనువున్ = కోరిన వస్తువులను ఇచ్చెడి ఆవును (సురభిని)

పని+కొను+అట్లు = వశపఱచుకొనిన (స్వాధీనము చేసికొనిన) విధముగా అపారములు+ఐన. = అంతులేని(వైన)

అభి+ఈప్సిత+ అన్నముల్ = కోరబడిన (కోరిన) భోజనములను (కోరిన ఆహార పదార్థములను)

పెట్టుదున్ = ఏర్పఱతును, వడ్డింతును

II ప్రతిపదార్థము

తన చూపు = తన కంటి చూపును

అంబుధి మీదన్ = సముద్రంపై

చాచి = బాగా ప్రసరింపజేసి

శ్రవణ ద్వంద్వంబు = చెవుల జంటను( తన చెవులు రెండింటిని )

నిక్కించి = నిక్కించి ( నిక్కపొడిచేటట్లు చేసి )

వంచిన = కొంచెము వంచిన

చంచత్ + భుజాముల్ = కదులుతున్న చేతులను

సముత్కటీ = మిక్కిలి విశాలమైన

కటీ సీమంబులన్ = మొల పైభాగములందు

పూన్చి = గట్టిగా ఉంచి

తోకన్ = తన తోకను

నభోవిధికిన్ = ఆకాశములోనికి

పెంచి = ఎత్తుగా పెంచి

అంఘ్రులు = పాదములు

ఇఱియంగాన్ + పెట్టి = బిగించి పెట్టి

బిట్టు + ఊది = గట్టిగా గాలి పీల్చి

గ్రక్కునన్ = వెంటనే

ఆ + కొండ = ఆ మహేంద్ర పర్వతమును

అడంగన్ = అణిగి పోయేటట్లు

త్రొక్కి = కాళ్లతో త్రొక్కి

పయికిన్ = ఆకాశములోనికి

కుప్పించి= ఎగిరి

లంఘించుచోన్ = దూకేటప్పుడు

10 ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి జవాబు వ్రాయుము . 1× 3= 3

i ) మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు గదా! దీనినెలా సమర్థిస్తావు?

ii ) వ్యాసుని పాత్ర స్వభావాన్ని వివరించండి.

అక్షర దోషములు లేకుండా ఇచ్చిన ప్రశ్నలలో ఒక దానికి సరైన జవాబు వ్రాసినచో పూర్తి మార్కులు.

జవాబులు

జ )   కళ : ప్రకృతిలోని అందాలకు మానవుడు పరవశించాడు. దానిని అనుకరించడానికి ప్రయత్నించాడు. గుహలలో నివసించిననాడే గోడలపై జంతువుల బొమ్మలు చిత్రించాడు. అడవులలో నివసించే రోజులోనే మోడులు కూడా చిగురించేలా పాడాడు. గులకరాళ్ళు ములుకుల మీద గజ్జెకట్టి నాట్యం చేశాడు. ఇవి అన్నీ మానవునిలోని కళాశక్తికి నిదర్శనాలు. అందుచేత 'కళ' మానవ పురోగతిలో తోడుగా నిలిచి అతని మనసుకు ఉత్సాహాన్ని నింపింది. కవిత : ఘీంకరించడమే కాదు. చక్కని నొక్కులు గల చిక్కని పదాలతో పాటలు రచించి పాడుకొన్నాడు. నాలుగు గీతలతో ఒక చిత్రాన్ని రచించాడు. తప్పటడుగులు మాని శాస్త్రీయ నృత్యం చేశాడు. కూతలు మాని భాష నేర్చుకొన్నాడు. అలతి పదాలతో పాటలు అల్లుకొన్నాడు. ఇవి అన్నీ మానవునిలోని కవితాసక్తిని నిరూపిస్తున్నాయి. అందుచేత 'కవిత్వం' మానవ పురోగతిలో అడుగడుగునా లోడై కర్తవ్యాన్ని గుర్తు చేసింది. ఆహ్లాదాన్ని పెంచింది.

విజ్ఞానం : మానవుని పురోగతిలో 'విజ్ఞానం' ప్రధానపాత్ర పోషించింది. కళ, కవిత్వాలు అతనిలోని విజ్ఞానాన్ని తట్టిలేపాయి. శోధించాడు, సాధించాడు. చక్రం కనుగొన్నాడు. కష్టంగా బరువులెత్తినవాడు సులువుగా బరువులను తరలించాడు. జీవితాన్ని తన విజ్ఞానంతో సుఖమయం చేసుకొన్నాడు. నిప్పును కనుగొన్నాడు. మానవ జీవితంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. కమ్మని భోజనం దొరికింది. ధాన్యం పండించాడు. సౌఖ్యమంతమైన రోజులు సృష్టించాడు. అద్భుతాలెన్నో సృష్టించాడు. అంతరిక్ష పరిశోధనల దాకా అతని విజ్ఞానం పురోగమించింది. పురోగమిస్తోంది. పురోగమిస్తుంది.

పై వాటిని పరిశీలిస్తే మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడై అతనిని ఆకాశమంత ఎత్తుకు పెంచాయి. అనడం సమర్థనీయమే.

జ.   వ్యాసుడు అఖిల విద్యలకూ గురువు. ఈయనకు పదివేలమంది శిష్యులు ఉండేవారు. ఈయన కాశీ నగరంలో శిష్యులకు విద్య నేర్పుతూ, భిక్షాటన చేసుకొంటూ జీవించేవాడు. ఉదయమే లేచి పాపాత్ముడి ముఖం చూడడం వల్లనే తనకు భిక్ష దొరకలేదని వ్యాసుడు అనుకున్నాడు. సూర్యాస్తమయం అయిన తర్వాత, ఆయన ఆ రోజుకు తినేవాడు కాదు. బ్రాహ్మణ గృహాల వద్ద మాధుకర భిక్షతో జీవించేవాడు. వ్యాసుడు సులభ కోపి. తనకు రెండు రోజులు భిక్ష దొరకలేదని కాశీ నగరాన్ని శపించబోయాడు. ఈయన శిష్యులు | లేకుండా తాను ఒక్కడూ భుజించననే వ్రతం పట్టిన శిష్య ప్రేమికుడు. నిత్యం పవిత్ర గంగాస్నానం చేసేవాడు. పార్వతీదేవిచేత మందలింపబడి, తన తప్పును గ్రహించిన ఉత్తముడు వ్యాసుడు.

11. ఈ క్రింది వానిలో ఒక దానికి సందర్భ వ్యాఖ్య వ్రాయండి. 1×2= 2

i ) " చిక్కని నొక్కులతో చక్కని పదాలు పడుకున్నాడు "

ii ) " పవనాశకోటి నాశ పరచి గమించెన్ "

i ) ఈ వాక్యం అయ్యలరాజు రామభద్రునిచే రచింపబడిన'రామాభ్యుదయం ' అనే ప్రబంధంలోని ఆరవ ఆశ్వాశం నుండి గ్రహింపబడిన " సముద్రలంఘనం " అను పాఠ్యభాగము లోనిది

సందర్భం :- ,హనుమంతుడు సముద్రాన్ని లంఘిస్తున్న సందర్భం లోనిది

భావం :- గాలి ఆహారంగా గల పాములకు ఆహారం లభించిదన్న ఆశ కలిగించి వేగంగా గాలి ముందుకు సాగిందని పై వాక్య భావం .

ii ) " చక్కని నొక్కులతో చిక్కని పదాలు పాడుకున్నాడు."

కవి పరిచయం :- ఈ వాక్యం విద్వాన్ విశ్వం కలం నుండి జాలువారిన రచనా సంపుటి నుండి స్వీకరింపబడిన మాణిక్యవీణ అను పాఠ్యభాగము లోనిది .

సందర్భం :- మనిషి కన్నులు తెరవగానే ప్రకృతి అందాలను చూచి పరవశించి తన గాన మాధుర్యంతో ఎండిన చెట్లను కూడా చిగురింప చేసాడని కవి వివరించిన సందర్భములోనిది ఈ వాక్యము .

భావము : - స్వరాల సుకుమారపు నొక్కులతో మనసుకు హత్తుకునే పాటలు పాడాడు .

15 ఈ క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నలకు జవాబులు వ్రాయము 1 × 4 = 4

i ) రామ సుగ్రీవుల మైత్రి

వాలి తన్ను చంపడానికి పంపిన వీరులని రామలక్ష్మణులను చూసి సుగ్రీవుడు భయపడటం. హనుమంతుడు రామలక్ష్మణులను సుగ్రీవుడు వద్దకు చేర్చుట, వాలితో గల వైరం అగ్నిసాక్షిగా రామలక్ష్మణులు సుగ్రీవుడు మిత్రులగుట వాలితో యుద్ధం సముద్రాన్ని దాటించడానికి సుగ్రీవుడు సాయం.

ii ) సీత,జాడ వృత్తాంతం.

* హనుమ మహేంద్రగిరిని చేరటం

* సీతను చూచిన వృత్తాంతం

* రావణుని శక్తి సామర్ధ్యాలను తెలుపుట

* సీత ఇచ్చిన ఆనవాలు  చూడామణి రామునికి ఇవ్వడం

8 అక్షర దోషములకు 1 మార్కు తగ్గించాలి. ఈ నియమం అన్ని ప్రశ్న జవాబులకు వర్తించును.

***